దవాఖాన నిర్మాణ పనుల పరిశీలన

నాయకులకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడు కిశోర్‌బాబును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పోచారం

కోటగిరి, జనవరి16: మండలకేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ దవాఖాన భవన నిర్మాణ పనులను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహాన్ని పరిశీలించారు.

నాయకులకు పరామర్శ..

ఇటీవల గాంధారి ఎక్స్‌రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్‌ఎంపీపీ వల్లెపల్లి శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొల్లూర్ కిశోర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హామీద్, మాజీ చైర్మన్ నీరడి గంగాధర్ తీవ్ర గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోచారం.. వారిని పరామర్శించారు. రోడ్డు ప్రమాదం వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వల్లెపల్లి శ్రీనివాసరావుకు, హమీద్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ పత్తి లక్ష్మణ్, విండో చైర్మన్ కూచి సిద్దూ, కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, ఏఎంసీ మాజీ చైర్మన్ నీరడి గంగాధర్, బీర్కూర్ గంగాధర్, బర్ల మధు తదితరులు ఉన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత రాంపూర్‌తండా జట్టు

రాంపూర్ తండా జట్టుకు ట్రోఫీని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్‌తో కలిసి అందజేస్తున్న సర్పంచ్ లలిత

బాన్సువాడ రూరల్, జనవరి 16 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని రాంపూర్ తండాలో మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో రాంపూర్ తండా జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన జట్టుకు రూ.8వేల నగదుతోపాటు ట్రోఫీని సర్పంచ్ లలిత, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో తండా పెద్దలు అంబర్‌సింగ్, గోప్యానాయక్, శ్రీనూ నాయక్, ఫకీరానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్ మండలం రైతునగర్‌లో యువతులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

డోంగ్లీ మండలంలో నిర్వహించిన సంబురాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే

ఊరూరా సంక్రాంతి సంబురాలు

- గ్రామాల్లో పండుగ సందడి
- ముగ్గులు, నోములు, గాలిపటాలతో ప్రజలు బిజీబిజీ

నిజాంసాగర్‌లో గాలిపటాలు ఎగురవేస్తున్న యువకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి16: సంక్రాంతి పండుగను జిల్లావ్యాప్తంగా ప్రజలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించుకున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ వేడుకల్లో చిన్నాపెద్ద, ఆడామగ అందరూ పాల్గొన్నారు. యువతులు, మహిళలు ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. నోములు నోచుకున్నారు. చిన్నారులకు బోగి పండ్లు పోశారు. భోగి సందర్భంగా పండివంటలు, సంక్రాంతి, కనుమను పురస్కరించుకొని మాంసాహారం తయారు చేసుకొని భుజించారు. యువకులు డాబాలపై డీజే సిస్టంను పెట్టుకొని గాలి పటాలు ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు. పలు గ్రామాల్లో చిన్నారులకు గాలి పటాల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఎక్కడెక్కడో ఉన్న వారందరూ ఇండ్లకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొన్నది.

బీర్కూర్ మండలంలోని రైతునగర్‌లో సోమవారం జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబురాల్లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులను ఆయన తిలకించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. డోంగ్లీలోని శశాంక్ పాటిల్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన సంక్రాంతి సంబురాల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండేతోపాటు శశాంక్‌పాటిల్, ఆనంద్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ మండలంలోని లచ్చన్ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గాంధారి మండలం బ్రాహ్మణపల్లిలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న గ్రామపెద్దలు

బాన్సువాడలో ముగ్గులు వేస్తున్న యువతి

మహ్మద్‌నగర్ మండలం హసన్‌పల్లిలో ముగ్గులను తిలకిస్తున్న మాజీ జడ్పీటీసీ జయప్రదీప్, ఎస్సై రాజశేఖర్

నిజాంసాగర్‌లో సంక్రాంతి నోముకుంటున్న మహిళలు

ఎల్లారెడ్డి, చుక్కాపూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

విజేతకు బహుమతిని అందజేస్తున్న అతిథులు

క్రీడలతో మానసికోల్లాసం

ఎల్లారెడ్డి, జనవరి 16: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని, దీంతోపాటు మేధస్సును పెంచుతాయని నాగిరెడ్డిపేట సర్పంచ్ సునీతా వెంకట్‌రెడ్డి అన్నారు. షైన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోపాల్‌పేటలో రెండు రోజుల పాటు చెస్, క్యారమ్స్, షటిల్ పోటీలను నిర్వహించారు. ఆయా పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌తోపాటు ఎంపీపీ రాజ్‌దాస్, జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, గోపాల్‌పేట సర్పంచ్ సునీతాకిరణ్‌తో కలిసి విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో షైన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు మసీ యొద్దీన్, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

బాన్సువాడ రూరల్, జనవరి 16 : మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన చిట్ట సంజీవ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మంగళవారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సంజీవ్ మరణించడం శోచనీయమని సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం పెద్దలు శంకర్, గంగారాం, విఠల్, సాయిలు, రాములు, బాలయ్య, హన్మాండ్లు, లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం పెద్దలు

మనస్తాపంతో జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య

బీబీపేట్, జనవరి 16 : స్థానిక తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పని చేస్తున్న శ్రీకాంత్ మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై అనిల్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ సోదరుడు రెండు నెలల క్రితం మృతి చెందాడు. దీనికి తోడు వేతనం సరిగా రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీకాంత్ బీబీపేట పెద్ద చెరువులో మంగళవారం దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శ్రీకాంత్ మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుడి తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సేంద్రియ పద్ధతిలో చెరుకు సాగు

రైతును అభినందిస్తున్న ప్రజా ప్రతినిధులు

సదాశివనగర్, జనవరి 16: కుప్రియాల్ గ్రామానికి చెందిన రైతు సురుకంటి మైపాల్‌రెడ్డి సేంద్రియ పద్ధతిలో చెరుకు పంట సాగుచేశాడు. ప్రస్తుతం బెల్లం తయారు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. మైపాల్‌రెడ్డి ఆవులను పెంచి పేడ, మూత్రంతో ఎరువులను తయారు చేసి పంటలకు వేస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువులు వినియోగించడంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నదని, దీంతో సేంద్రియ సాగు అవలంబిస్తున్నట్లు తెలిపారు. ఎకరం భూమిలో 40 క్వింటాళ్ల వరకు బెల్లం దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుతం క్వింటాలుకు రూ.11వేలు ధర పలుకుతుందని తెలిపారు. అవసరం ఉన్న వారికి తాను కిలో రూ.110 చొప్పున విక్రయిస్తున్నట్లు చెప్పాడు. మైపాల్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు, అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ మర్రి సదాశివారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పైడి సంతోష్‌రెడ్డి, చెట్కూరి ఆనంద్‌రెడ్డి తదితరులు సందర్శించి, అతడిని అభినందించారు.

ఆలయాల్లో స్వచ్ఛతీర్థ కార్యక్రమం నిర్వహించాలి

బాన్సువాడ టౌన్, జనవరి 16 : ఈ నెల 22వ తేదీ వరకు ప్రతి ఆలయంలో స్వచ్ఛ తీర్థ కార్యక్రమం నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. పట్టణంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలన్నారు. 18న బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయంలో స్వచ్ఛ తీర్థ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గార్గె, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, బాన్సువాడ పట్టణ కార్యదర్శి కోనాల గంగారెడ్డి, నాయకులు హన్మాండ్లు, డాకయ్య, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు

పిట్లం, జనవరి 16: పిట్లంలోని అయ్యప్ప స్వామి ఆభరణాలను మకర సంక్రాంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఊరేగించారు. మండలకేంద్రంలో భాజాభజంత్రీలతో వేద మంత్రాల నడుమ ఊరేగింపు నిర్వహించిన అనంతరం స్వామివారికి అలంకరించారు. ఆలయంలో జ్యోతి దర్శనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భగవాన్, నర్సాగౌడ్, బొడ్లరాజు, ఈశ్వర్‌రెడ్డి, అశోక్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో పడిపూజ..

ఎల్లారెడ్డి, జనవరి 16: ఎల్లారెడ్డి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సాయం త్రం అయ్యప్ప పడి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శబరిమలలో మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం నిర్వహించే సమయం లో ఎల్లారెడ్డిలో కూడా పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గురుస్వాములు చంద్రం స్వామి, పూజారి శ్రీనివాస్, నవీన్, కృష్ణారెడ్డి, పుండరి వెంకన్న పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నిజాంసాగర్, జనవరి 16: తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా యూనిట్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, జడ్పీ మాజీ చైర్మన్ రాజు ఆవిష్కరించారు. మహ్మద్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రోదయ కుమార్, ప్రధాన కార్యదర్శి విఠల్, సీసీ గంగాప్రసాద్, ఉద్యోగులు రఘు, పీరులాల్‌నాయక్, కిషన్‌రావు, రవికాంత్, నరేశ్, దేవారావు, ఖలీల్, రమేశ్‌కుమార్, అబ్దుల్ రశీద్, వెంకటరామిరెడ్డి, అరుణ్, షేక్ వాహబ్, తాహర్‌అలీ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ శోభ

మల్కాపూర్ హనుమాన్ ఆలయంలో సప్తాహం

బిచ్కుంద, జనవరి 16: మండల కేంద్రంలోని మల్కాపూర్ హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తాహం నిర్వహిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వార్కరీలతో కలిసి భజనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌పటేల్, హన్మాండ్లు సేట్, డాక్టర్ రాజు, సంజూపటేల్, మారుతి, భక్తులు పాల్గొన్నారు.

సప్తాహంలో భజన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే షిండే

అందుబాటులో విత్తనాలు

సదాశివనగర్, జనవరి 16: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు అవసరమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని విండో చైర్మన్ మర్రి సదాశివారెడ్డి, సీఈవో కడెం భైరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1010, జగిత్యాల (24423) రకం వరి 25 కేజీల బస్తా రూ.820చొప్పున విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు సొసైటీకి వచ్చి విత్తనాలు తీసుకెళ్లాలని సూచించారు.

చిన్న పొరపాట్లతో ప్రమాదాలు

అవగాహన కల్పిస్తున్న ఏఎంవీఐ విక్రమ్

ఎల్లారెడ్డి, జనవరి 16: వాహనదారులు చేస్తున్న చిన్న, చిన్న పొరపాట్లతో పెద్ద నష్టాలు జరుగుతున్నాయని కామారెడ్డి ఏఎంవీఐ విక్రమ్ అన్నారు. తాడ్వాయిలో మంగళవారం ఏర్పాటుచేసిన రోడ్డు భద్రతా మాసోత్సవాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టును తప్పకుండా ధరించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ.. ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తాడ్వాయి ఎస్సై ఆంజనేయులు, సర్పంచ్ సంజీవ్, వైస్ ఎంపీపీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

బిచ్కుంద, జనవరి 16: బిచ్కుందకు చెందిన గంగోత్రికి పోచంపాడ్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గంగోత్రి పోచంపాడ్ గురుకుల పాఠశాలలో చదివింది. ఎంసెట్‌లో ర్యాంక్ సాధించి ప్రస్తుతం నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నది. పోచంపాడ్ గురుకుల పాఠశాలలో 1994 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు తమవంతుగా రూ.25వేల ఆర్థిక సహాయాన్ని విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో రచ్చ శివకాంత్, దుర్గాప్రసాద్, అశోక్, హన్మంత్ రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గంగోత్రికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

బాన్స్‌వాడ శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ శాఖకు బకాయి **రూ. 38,13,589.32 (ముప్పై ఎనిమిది లక్షల పదమూడు వేల ఐదు వందల ఎనభై తొమ్మిది రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే)** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ శాఖ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన **14.02.2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలము గా తెలియజేయడమైనది. రిజర్వు ధర **రూ. 34,27,200/-** మరియు బయానా డిపాజిట్: **రూ. 3,42,720/-**

రుణగ్రహీత: శ్రీ కొమ్మ శ్రీను, తండ్రి కొమ్మ తిరుపతి, ప్లాట్ నం. 3, బిసి హాస్టల్ రోడ్, బాన్స్‌వాడ - 503187.
హామీదారు: శ్రీమతి కొమ్మ ధనలక్ష్మి, భర్త: కొమ్మ శ్రీను, ప్లాట్ నం. 3, బిసి హాస్టల్ రోడ్, బాన్స్‌వాడ - 503187.
న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: జాయింట్ రిజిస్ట్రార్- IV: బాన్స్‌వాడ మరియు జిల్లా రిజిస్ట్రార్: నిజామాబాద్, బాన్స్‌వాడ గ్రామ పంచాయతీ పరిధిలో కామారెడ్డి జిల్లా, బాన్స్‌వాడ గ్రామం మరియు మండలం, శాంతినగర్ కాలనీ, అగ్రి గోదామ్ ఏరియా వద్ద గల 927 చ.అడుగుల విస్తీర్ణపు బిల్టప్ ప్లింత్ ఏరియా, సర్వే నం. 274/Aలో 188.41 చ.గజాల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్‌పై నిర్మించిన GP H.No. 5-5-88/1/1 కలిగిన ప్రస్తుతమున్న RCC నివాస రూఫ్ ఇల్లు స్థిరాస్తి. **సరిహద్దులు:** తూర్పు: వి. నర్సింగ్‌రావు ప్లాట్, పడమర: కె. ఫకీరా ప్లాట్, ఉత్తరం: 12 అడుగుల GP రోడ్, దక్షిణం: 21 అడుగుల GP రోడ్.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 16.01.2024 అధీకృత అధికారి
ప్రదేశం: బాన్స్‌వాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

న్యూ టౌన్ కామారెడ్డి శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి శాఖ**కు బకాయి **రూ. 7,67,205.50 (ఏడు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ఐదు రూపాయల యాభై పైసలు మాత్రమే)** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి శాఖ** యొక్క అధీకృత అధికారిచే **భౌతిక స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన ఇ-వేలం తేది: **14.02.2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలము గా తెలియజేయడమైనది. రిజర్వు ధర **రూ. 12,81,600/-** మరియు బయానా **రూ. 1,28,160/-.**

రుణగ్రహీతలు/ హామీదారులు: **రుణగ్రహీత: మెర్సీ సాజి భర్త సాజి శామ్యూల్,** ఇం.నం. MIG 2/184, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కామారెడ్డి- 503111. **హామీదారు: లేరు**
తనఖాపెట్టిన ఆస్తి వివరణ : శ్రీ మెర్సీ సాజి భర్త సాజి శామ్యూల్‌కి చెందిన, కామారెడ్డి మండలం మరియు జిల్లా, చిన్న మల్లారెడ్డి గ్రామం, ఫేజ్-11, గురు రాఘవేంద్ర కాలనీ వద్దగల 200 చ.గజాల మొత్తం ప్లాట్ విస్తీర్ణంలో 33.33 చ.గజాల అవిభాజ్య 1/6వ వాటాతో కామన్ ఏరియాలు మరియు కామన్ మెట్లుతో పాటు 630 చ.అడుగుల మొత్తం ప్లింత్ ఏరియా విస్తీర్ణం కలిగిన, GPLP No.1/2005 ప్రకారం సర్వే నం. 201/B, 201/2, 201/5, 201/6, 201/9B, 201/10A, 201/11, 201/12A, 201/12B, 201/13, 201/14, 201/15, 201/18, 205/1, 207/2, 207/3A, 207/4B, 207/7, 207/8A, 207/8B, 207/9, 208/7, 208/12, 208/13A, 208/13B, 208/13C, 208/15A, 208/17, 208/17A, 208/23, 208/28, 208/29, 208/30, 208/32 & 208/33 లో ఉన్న ఖాళీ ప్లాట్ నం. 48లో ''గురు రాఘవేంద్ర ఎన్‌క్లేవ్'' రెండవ అంతస్తులో మొత్తం పూర్తిచేయబడిన (రెసిడెన్షియల్ పార్టర్స్) తూర్పు వైపు RCC ఫ్లాట్ నం. SF-2 (తూర్పు వైపు పార్టన్స్) ఆస్తి యావత్తు. **సేల్ డీడ్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు:** తూర్పు: ఖాళీ, పడమర: మెట్లు మరియు ఫ్లాట్ నం. SF 2, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 16.01.2024 అధీకృత అధికారి
ప్రదేశం: న్యూ టౌన్ కామారెడ్డి

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I'm MASAGONI RAJESHWAR GOUD, S/o. Masagoni Rajeshwar Goud, R/o. 7-24, Arya Nagar, Nizamabad District, TS. Changed My Name as MASAGONI LAXMI NARSA GOUD, S/o. Masagoni Rajeshwar Goud.
NT-319338

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు